Andhra Jyothi

Chennai | Date: 18.01.08 | Page No: 01

# భారత సినీ పరిశ్రమలో దక్షిణాది పాత్ర అమోఘం

## దాసరి నారాయణరావు



**ఎల్వీ ప్రసాద్ శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి కరుణానిధి, డాక్టర్ దాసరి నారాయణరావు, కమలహాసన్, అంజలీదేవి, షావుకారు జానకి తదితరులు**

చెన్నయ్, జనవరి 17 (ఆన్‌లైన్): భారత చలన చిత్ర పరిశ్రమలో దక్షిణాది సినీ పరిశ్రమ పాత్ర చాలా వుందని డాక్టర్ దాసరి నారాయణరావు అన్నారు. ఎల్వీ ప్రసాద్ శతజయంతి ఉత్సవాలు నగరంలో గురువారం రాత్రి జరిగాయి. చెన్నయ్ ట్రేడ్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య మంత్రి కరుణానిధి ముఖ్య అతిథిగా విచ్చేయగా, కేంద్రమంత్రి డాక్టర్ దాసరి నారాయణరావు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఎల్వీ ప్రసాద్‌తో కలిసి మనోహర, ఇరువర్ ఉల్లం తదితర మూడు చిత్రాలకు పనిచేశానని చెప్పిన కరుణానిధి ఆయనతో వున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అనంతరం డాక్టర్ దాసరి నారాయణరావు మాట్లాడుతూ భారత సినీ పరిశ్రమకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందంటే దక్షిణాది రాష్ట్రాల సాంకేతిక నిపుణుల కృషి కారణమని అన్నారు. అయితే దురదృష్టవశాత్తూ స్వంత రాష్ట్రాలు వీరిని గుర్తించడంలో విఫలమవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా నటులు కమలహాసన్, అంజలీదేవి, షావుకారు జానకి తదితరులు కూడా పాల్గొన్నారు.